aglasem.com

FOR AP CLASS 10 PREPARATION

AP SSC Model Paper 2027 Telugu First Language - Model Paper 1

EXAM	YEAR	TYPE	SUBJECT
AP Class 10	2027	Sample Paper	Telugu

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27

BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

01 T & 02 T

S.S.C. EXAMINATIONS - FIRST LANGUAGE (Telugu)

BLUE PRINT FOR MODEL PAPER - 2026-27

Subject : TELUGU (First Language) **Max. Marks :** 100 **Time :** 3 hrs. 15 min

---

I. విద్యా సామర్థ్యాలు – భారత్వ పట్టిక

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	మార్కులు	శాతము
1.	అవగాహన	60	60%
2.	సున్నితత్వం	20	20%
3.	సృజనాత్మకత	20	20%
	మొత్తం	**100**	**100%**

II. పాఠ్య భారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

క్ర.సం.	పాఠ్యాంశాలు / విషయం	మార్కులు	శాతము
1.	పద్యభాగం	20	20%
2.	గద్యభాగం	20	20%
3.	ఉపవాచకం	20	20%
4.	పద్య, గద్య పాఠ్యాంశాల నుండి సృజనాత్మక ప్రశ్న	08	08%
5.	భాషాంశాలు	32	32%
	మొత్తం	**100**	**100%**

III. ప్రశ్నానురూప భారత్వ పట్టిక

క్ర.సం.	ప్రశ్నరూపం	ప్రశ్నల సంఖ్య	మార్కులు	మొత్తం మార్కులు	శాతం
1.	వ్యాసరూప ప్రశ్నలు	07	08	56	56%
2.	లఘు ప్రశ్నలు	03	04	12	12%
3.	అతిలఘు ప్రశ్నలు	09	02	18	18%
4.	లక్ష్యాత్మక ప్రశ్నలు	14	01	14	14%
	మొత్తం	**33**		**100**	**100%**

---

01 T & 02 T

IV. 10వ తరగతి – ప్రథమభాష – తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం) 2026-27

క్ర.సం.	పాఠ్యాంశాలు	అవగాహన 60 మార్కులు				సున్నితత్వం 20 మార్కులు		సృజనాత్మకత 20 మార్కులు		మొత్తం 100 మార్కులు			
		వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య	వ్యాస	అతి లఘు	వ్యాస	అతి లఘు	వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య
1.	పద్యభాగం	$(8)^1$	$(4)^1$	–		$(8)^1$	–	–	–	$(8)^2$	$(4)^1$	–	–
2.	గద్యభాగం	$(8)^1$	$(4)^1$	–		$(8)^1$	–	–	–	$(8)^2$	$(4)^1$	–	–
3.	ఉపవాచకం	$(8)^1$	$(4)^1$	–	–	–	–	$(8)^1$	–	$(8)^2$	$(4)^1$	–	–
4.	పద్యం/గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న	–	–	–	–	–	–	$(8)^1$	–	$(8)^1$	–	–	–
5.	భాషాంశాలు			$(2)^5$	$(1)^{14}$		$(2)^2$		$(2)^2$			$(2)^9$	$(1)^{14}$
	మొత్తం	**24**	**12**	**10**	**14**	**16**	**4**	**16**	**4**	**56**	**12**	**18**	**14**
		60				**20**		**20**		**100**			

H బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తుంది.

V. ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక – తెలుగు ప్రథమభాష

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు	ప్రశ్న రకం	ప్రశ్నల స్వభావం
I.	అవగాహన	1.	ప్రతిపదార్థం (అంతర్గత ఎంపిక ఉంది)	8 మా॥	వ్యాసరూపం	పద్య పాఠాలలో పువ్వు గుర్తు ఉన్న పద్యాలు మాత్రమే ఇవ్వాలి. శతకమాధుర్య పాఠం నుండి ఒక పద్యం ఖచ్చితంగా ఇవ్వాలి.
		2.	పరిచిత గద్యం–ప్రశ్నలు	8 మా॥	వ్యాసరూపం	గద్యపాఠ్యాంశాలలోని ముఖ్యమైన పంక్తులను ఇవ్వాలి. జవాబు పూర్తి వాక్యరూపంలో రాయాలి.
		3.	ఉపవాచకం– కాండములను గురించి రాయడం	8 మా॥	వ్యాసరూపం	ఇచ్చిన సంఘనటలు ఏ కాండమునకు చెందినవో గుర్తించి ఆ కాండముల పేర్లు పూర్తి వాక్య రూపంలో రాయాలి. ఒకే కాండము నుండి రెండు సంఘటనలు ఇవ్వరాదు.

01 T & 02 T

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు	ప్రశ్న రకం	ప్రశ్నల స్వభావం
		4.	కవిపరిచయం	4 మా॥	లఘురూపం	పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి. * శతక మాధుర్యం నుండి ఇవ్వరాదు.
		5.	ప్రక్రియ/నేపథ్యం	4 మా॥	లఘురూపం	గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి.
		6.	పాత్ర స్వభావం	4 మా॥	లఘురూపం	ఉపవాచకం నుండి మాత్రమే ఇవ్వాలి.
		7 (అ), (ఆ)	అర్థాలు గుర్తించడం.	2×1=2మా॥	అతిలఘు రూపం	పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		8 (అ), (ఆ)	పర్యాయపదాలు గుర్తించడం.	2×1=2మా॥	అతిలఘు రూపం	పాఠ్యాంశం చివర, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		9 (అ) (ఆ)	వికృతి పదానికి ప్రకృతి గుర్తించడం ప్రకృతి పదానికి వికృతి గుర్తించడం.	2×1=2మా॥	అతిలఘు రూపం	పాఠ్యాంశం చివర, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		10 (అ), (ఆ)	నానార్థాలు గుర్తించడం.	2×1=2మా॥	అతిలఘు రూపం	పాఠ్యాంశం చివర, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		11 (అ), (ఆ)	వ్యుత్పత్త్యర్థాలు గుర్తించడం.	2×1=2మా॥	అతిలఘు రూపం	పాఠ్యాంశం చివర, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		12	వాక్యంలో ఇచ్చిన సంధి పదాన్ని విడదీసిన రూపాన్ని గుర్తించండం.	1 మా॥	లక్ష్యాత్మకం	పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి.
		13	సూచించిన సంధి పదాన్ని గుర్తించడం.	1 మా॥	లక్ష్యాత్మకం	పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి.
		14	ఇచ్చిన సంధి పదం ఏ సంధికి చెందినదో గుర్తించడం.	1 మా॥	లక్ష్యాత్మకం	పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి.
		15	సమాస పదానికి విగ్రహ వాక్యం గుర్తించడం	1 మా॥	లక్ష్యాత్మకం	పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి.
		16	ఇచ్చిన సమాసపదం ఏ సమాసానికి చెందినదో గుర్తించడం	1 మా॥	లక్ష్యాత్మకం	పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి.

01 T & 02 T

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు	ప్రశ్న రకం	ప్రశ్నల స్వభావం
		17	సరైన ఆధునిక వచనరూపాన్ని రాయడం.	1 మా॥	లక్ష్యాత్మకం	పద్య గద్యాలలోని ప్రాచీన గ్రాంథిక భాషా వచనాలను, పద్యపాదాలను ఇవ్వవచ్చు. వాటికి సరైన ఆధునిక వచన రూపాన్ని గుర్తించాలి.
		18	వ్యతిరేకార్థక వాక్యం రాయడం.	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
		19	ఇచ్చిన సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా రాయడం	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
		20	సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయడం.	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా, ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
		21	కర్తరి వాక్యానికి సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించడం	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా, ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
		22	ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మార్చి రాయడం	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
		23	ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యమో రాయడం	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
		24	ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యమో రాయడం	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
		25	సూచించిన వాక్యానికి ఉదాహరణ రాయడం.	1 మా॥	లక్ష్యాత్మకం	ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును.
II.	సున్నితత్వం	26.	విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది)	8 మా॥	వ్యాసరూపం	పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి.
		27.	విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది)	8 మా॥	వ్యాసరూపం	గద్య భాగం నుండి మాత్రమే ఇవ్వాలి.

01 T & 02 T

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు	ప్రశ్న రకం	ప్రశ్నల స్వభావం
		28	అలంకారం ఏదో గుర్తించి లక్షణం రాయడం.	2 మా॥	అతిలఘు రూపం	పాఠ్యాంశాలలోని వ్యాకరణాంశాల యందు పేర్కొన్న ముఖ్యమైన అలంకారం నుండి ఇవ్వాలి. అలంకారం ఏదో గుర్తించి లక్షణం రాయాలి.
		29.	పద్య పాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి పద్యం పేరు రాయడం.	2 మా॥	అతిలఘు రూపం	ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూలం పద్యపాదాలను ఇవ్వాలి. పాఠ్యపుస్తకంలోని చుక్క గుర్తుగల పద్యాల నుండి ఇవ్వాలి.
III.	సృజనాత్మకత	30.	సృజనాత్మక ప్రశ్న (అంతర్గత ఎంపిక ఉంది.)	8 మా॥	వ్యాసరూపం	పద్యభాగం నుండి ఒకటి ఇవ్వాలి. గద్యభాగం నుండి ఒకటి ఇవ్వాలి. * రెండు ప్రశ్నలూ ఒకే భాగం నుండి ఇవ్వరాదు. లేఖ, సంభాషణ, ప్రకటన, ఇంటర్వ్యూ, అభినందన పత్రం, కరపత్రం, వర్ణన, నినాదాలు మొ॥వి.
		31.	విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది.)	8 మా॥	వ్యాసరూపం	ఉపవాచకంలోని ఏ కాండము నుండి అయినా ఇవ్వవచ్చును. ఒకే కాండము నుండి రెండు ప్రశ్నలు ఇవ్వరాదు.
		32	వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి, విడిగా రాయడం.	2 మా॥	అతిలఘు రూపం	పాఠ్యాంశం లోనివి మాత్రమే ఇవ్వాలి.
		33	ఇచ్చిన జాతీయానికి అర్థం/సందర్భం రాయడం.	2 మా॥	అతిలఘు ప్రశ్న	ఉపవాచకంలోనివి మాత్రమే ఇవ్వాలి.

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

01 T & 02 T

TELUGU (FIRST LANGUAGE)

తెలుగు (ప్రథమభాష)

మాదిరి ప్రశ్నపత్రము-1 : 2026-27

(Model Question Paper-2026-27)

సమయం : 3 గం. 15 ని॥ **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1. *ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.*
2. *ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.*
3. *ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.*
4. *సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.*

విభాగము-I

I. అవగాహన **(60 మార్కులు)**

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు గుర్తించండి. **3 × 8 = 24 మా.**

1. కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.

తెలివి యొకింత లేనియెడ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్
దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితిఁ దొల్లియిప్పు డు
జ్జ్వలమతు లైన పండితుల సన్నిధి నించుక బోధశాలినై
తెలియనివాఁడనై మెలఁగితిం గతమయ్యె నితాంత గర్వమున్

(లేదా)

ఎంతయు వృద్ధ లై తమకు నీ వొకరుండవ తెప్ప గాఁగ న
త్యంతముదంబునన్ బ్రదుకు తల్లిని దండ్రిని నుజ్జగించి ని
శ్చింతుఁడవై సదాధ్యయనశీలత వారి యనుజ్ఞ లేక యే
కాంతమ యెమ్మెయిన్ వెడలితక్కట! నీవు గరంబు క్రూరతన్.

2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

పరధనాపేక్ష పనికిరాదు అన్నారు అన్నమయ్య. ఈనాడు సమాజంలో ఎందరినో చూస్తున్నాము. సులభధనం కావాలి. కష్టం లేకుండా ధనం సంక్రమించాలి. ప్రాణాపాయముంటే ఉండవచ్చుగాక. అయినా కొందరు దోపిడీ మూలంగా సంపాదిస్తున్నారు. ఇది మంచిది కాదు. నిందలపాలు కాకుండా జీవించడం ఉత్తమ లక్షణం. కానీ ఒక్కోసారి మన తప్పిదం లేకున్నా నిందలూ, అనుమానాలు వస్తూంటాయి. అలాంటివాటికి చోటివ్వకుండా బతకడం ముఖ్యం. ఇది కష్ట సాధ్యమే కావచ్చు గాక. కానీ అలవరచుకోవడం అవసరం. సరసజీవనం గడపడం మానవుని మనుగడకు మంచిది. విరసవర్తనం తనకు తనతోటివారికి దుఃఖాన్ని కలిగిస్తుంది. విరసవర్తనాన్ని విడనాడడమే

01 T & 02 T

ముఖ్యం. ఈ మంచి లక్షణాలు కలిగినప్పుడే జీవితం సుఖమయమవుతుంది.

ప్రశ్నలు :

అ) ఎలా జీవించడం ఉత్తమ లక్షణం ?

ఆ) మానవుని మనుగడకు ఏది మంచిది ?

ఇ) పరధనాపేక్ష పనికిరాదని ఎవరన్నారు ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

3. రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏయే కాండములకు చెందినవో వాక్యరూపంలో రాయండి.

అ) శ్రీరాముడు తండ్రి మరణవార్త విని విలపించాడు.

ఆ) సీతాదేవి దర్శనంతో ప్రధానకార్యం ముగిసింది హనుమంతునికి.

ఇ) తాటక వధతో దుష్ట సంహారానికి పూనుకున్నాడు రాముడు.

ఈ) ప్రాణభయంతో ఋష్యమూకానికి పరుగులు తీశాడు సుగ్రీవుడు.

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **3 × 4 = 12 మా.**

4. 'యుద్ధ విజేత' పాఠ్యభాగ కవి జీవిత విశేషాలను గురించి సంక్షిప్తంగా తెలియజేయండి.

5. 'వ్యాసము' ప్రక్రియను సమగ్రంగా వివరించండి.

6. 'సుగ్రీవుని' పాత్ర స్వభావాన్ని రాయండి.

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు గుర్తించండి. **5 × 2 = 10 మా.**

7. **గీత గీసిన పదాలకు సరైన అర్థాలను గుర్తించండి**

అ) సరోవరంలో బాతులు చక్కగా ఈదుతున్నాయి.

అ) సరస్సు ఆ) నది ఇ) సముద్రం ఈ) బావి

ఆ) కళింగ యుద్ధంలో రుధిరం ఏరులై పారింది.

అ) శవం ఆ) కత్తి ఇ) రక్తం ఈ) ఏనుగు

8. **గీత గీసిన పదాలకు సరైన పర్యాయ పదాలను గుర్తించండి**

అ) సంపాదించిన ధనంలో కొంత దానధర్మాలకు వినియోగించాలి.

అ) నీరు, జలం ఆ) సంపద, సొమ్ము

ఇ) పశువు, జంతువు ఈ) బంగారం, పుత్తడి

01 T & 02 T

ఆ) అడవిలో వివిధ రకాల వృక్షజాతులు ఉంటాయి.

అ) అరణ్యం, విపినం ఆ) కాన, కొండ

ఇ) అరణ్యం, వృక్షము ఈ) విపినం, కేయూరం

9. **గీత గీసిన పదాలకు సూచించిన విధంగా జవాబులను గుర్తించండి**

అ) నీవు నమ్మిన దమ్ముము నిన్ను ఎప్పుడూ కాపాడుతుంది.

(గీత గీసిన పదానికి సరైన ప్రకృతి పదం గుర్తించండి.)

అ) పుణ్యం ఆ) ధర్మం ఇ) ధనము ఈ) ధరణి

ఆ) తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడు చెదపురుగులతో సమానం.

(గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించండి.)

అ) పుతురుడు ఆ) పూరుడు ఇ) కుమారుడు ఈ) బొట్టె

10. **గీత గీసిన పదాలకు నానార్థాలు గుర్తించండి**

అ) ఆ కొమ్మలో దాగిన కోకిల తియ్యగా పాడింది.

అ) శబ్దము, పాట ఆ) బుద్ధి, తెలివి

ఇ) శాఖ, స్త్రీ ఈ) భూమి, వెల

ఆ) పేదలు ఉదరము నింపుకోవడానికే చాలా కష్టపడతారు.

అ) ఇల్లు, యుద్ధం ఆ) పొట్ట, నడుము

ఇ) పాదము, దేహము ఈ) మస్తకము, తోక

11. **గీత గీసిన పదాలకు వ్యుత్పత్త్యర్థాలను గుర్తించండి.**

అ) శివుని మెడలో భుజగము ఆభరణంగా ఉంటుంది.

అ) అన్నింటిని తలిసినవాడు (విద్వాంసుడు)

ఆ) కరము కలది (ఏనుగు)

ఇ) చలనం లేనిది (అచలం)

ఈ) కుటిలంగా పోవునది (సర్పము)

01 T & 02 T

ఆ) నీలి మబ్బుల ఆకాశం ఎంతో అందంగా ఉంటుంది.

అ) దీని యందంతట సూర్యచంద్రులు ప్రకాశించుదురు (గగనం)

ఆ) ద్రవమై యుండునది (నీరు)

ఇ) నీటిని ఇచ్చునది (మబ్బు)

ఈ) మరణాన్ని పొందింపనిది (సుధ)

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు గుర్తించండి. **5 × 1 = 5 మా.**

12. యుద్ధోన్మాది ప్రజలకు శాంతి లేకుండా చేస్తాడు.

(గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి.)

అ) యుద్ధో + ఉన్మాది ఆ) యుద్ధ + ఓన్మాది

ఇ) యుద్ధ + ఉన్మాది ఈ) యుద్ధ + ఇన్మాది

13. కింది పదాలలో **'ఉత్వసంధి'** కి చెందిన పదాన్ని గుర్తించండి.

అ) అత్యున్నత ఆ) ఉన్నతోన్నత

ఇ) ధర్మాత్ముడు ఈ) నిజంబగు

14. అత్యంత ప్రతిభావంతులకు ప్రభుత్వం పురస్కారం అందిస్తుంది.

(గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.)

అ) అత్వ సంధి ఆ) యణాదేశ సంధి ఇ) రుగాగమ సంధి ఈ) గుణ సంధి

15. ఆ పద్యం చదవడానికి రెండు నిమిషాలు పట్టింది.

(గీత గీసిన పదానికి విగ్రహవాక్యం గుర్తించండి.)

అ) రెండు కొరకు నిమిషాలు ఆ) రెండు సంఖ్యగల నిమిషాలు

ఇ) రెండు యొక్క నిమిషాలు ఈ) రెండు చేత నిమిషాలు

16. దైవ బలంతో పాటు మానవ ప్రయత్నం కూడా ఉండాలి.

(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.)

అ) షష్ఠీ తత్పురుష సమాసం ఆ) చతుర్థీ తత్పురుష సమాసం

ఇ) తృతీయా తత్పురుష సమాసం ఈ) పంచమీ తత్పురుష సమాసం

01 T & 02 T

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **9 × 1 = 9 మా.**

17. ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె.

(ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని రాయండి.)

18. నాటక ప్రదర్శన జరిగింది.

(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)

19. స్వాతంత్ర్య సమరంలో పురుషులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరంలో స్త్రీలు పాల్గొన్నారు.

(ఈ సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చి రాయండి.)

20. ఆమె పాపకు చేయూతనిచ్చింది. ఆమె పాపను చక్కగా పెంచింది.

(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యంగా మార్చి రాయండి.)

21. ఎల్లమ్మ పండ్లను అమ్మింది.

(ఈ వాక్యానికి సరియైన కర్మణి వాక్యాన్ని రాయండి.)

22. "నేను రాను" అని రవి రాజుతో అన్నాడు.

(ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మార్చి రాయండి.)

23. సమయాన్ని వృథా చేయవద్దు.

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)

24. నీవు ఎక్కడికి వెళ్ళావు ?

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)

25. ఆశీరర్థక వాక్యానికి ఒక ఉదాహరణ రాయండి.

01 T & 02 T

విభాగము-II

II. సున్నితత్వం (20 మార్కులు)

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. **2 × 8 = 16 మా.**

26. ప్రకృతి సందేశం పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

(లేదా)

అనుచరులు ఎన్ని రకాలుగా ఉంటారు? వారి స్వభావాలను విశ్లేషించండి.

27. 'బతుకుగంప' పాఠ్యభాగంలో రచయిత్రికి, ఎల్లమ్మకు గల అనుబంధాన్ని సొంతమాట్లో రాయండి.

(లేదా)

కన్యాశుల్కం పాఠ్యభాగం ద్వారా రచయిత చెప్పదలచుకొన్న అభిప్రాయమేమిటి ?

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **2 × 2 = 4 మా.**

28. సముద్రపుటలలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

(పై వాక్యంలో గల అలంకారం గుర్తించి, లక్షణం రాయండి.)

29. ఎఱుఁగనగున్ స్వశక్తి నవనీశుఁడు నాలుగు పాళ్ళ మూఁడు పా

(గురు, లఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి.)

విభాగము-III

III. సృజనాత్మకత (20 మార్కులు)

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. **2 × 8 = 16 మా.**

30. మీకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడిని ప్రశంసిస్తూ అభినందన పత్రం రాయండి.

(లేదా)

జీవని పాఠ్యభాగం ఆధారంగా లలితకు, తరగతి ఉపాధ్యాయునికి మధ్య జరిగిన చర్చను సంభాషణ రూపంలో రాయండి.

01 T & 02 T

31. రామాయణం ఆధారంగా విశ్వామిత్రుడు ఉత్తమ గురువు అని ఎలా చెప్పగలవు ?

(లేదా)

సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **2 × 2 = 4 మా.**

32. బాపు అందమైన చిత్రాలు గీయడం వల్ల చేయితిరిగిన చిత్రకారుడిగా గుర్తింపబడ్డాడు.

(పై వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.)

33. 'సుగ్రీవాజ్ఞ' – **ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**